క్లుప్తంగా

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



సరస్వతిమాత విగ్రహం ఎదుట ఎంఈఓ, ఉపాధ్యాయులు

శివ్వంపేట(నర్సాపూర్): విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంఈఓ బుచ్చనాయక్ అన్నారు. మండల పరిధి పాంబండ ఉన్నత పాఠశాలలో గ్రామానికి చెందిన మైసయ్య యాదవ్ సరస్వతిమాత విగ్రహం ఏర్పాటు చేయించి 5 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మంగళవారం క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.

స్వచ్ఛత ప్రతిజ్ఞ



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

రామాయంపేట(మెదక్): స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో కేసీఆర్ కాలనీలో ర్యాలీ నిర్వహించచారు. అనంతరం తడి చెత్త, పొడి చెత్త సేకరణపై కాలనీవాసులకు అవగాహన కల్పించారు. త్వరలో కాలనీలో మొక్కలు నాటుతామని చైర్మన్ పేర్కొన్నారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల విద్యార్థులతో స్వచ్ఛతకు కృషి చేస్తామని మున్సిపల్ కమిషనర్ ఉమాదేవి ప్రతిజ్ఞ చేయించారు.

జెడ్పీటీసీకి ఎమ్మెల్యే పరామర్శ



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడి

చిన్నశంకరంపేట(మెదక్): జెడ్పీటీసీ పట్లోరి మాధవికి అండగా ఉంటామని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. మాధవి తల్లి వెంకమ్మ గుండెపోటుతో ఆదివారం రాత్రి మృతిచెందగా, మంగళవారం ఆమె కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, గవ్వలపల్లి ఉపసర్పంచ్ రామ్‌రెడ్డి ఉన్నారు.

సన్మానం



స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ నాయకులు

టేక్మాల్(మెదక్): గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా రేగోడ్ మండలంలోని గజ్వాడ గ్రామానికి వెళ్తున్న ఏఐసీసీ కొప్పుల రాజుకు సోమవారం మండలంలోని బొడ్మట్‌పల్లిలో పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. సీడబ్ల్యూసీ శాశ్వత ఆహ్వానితులు, మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలో నాయకులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నిమ్మ రమేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సంగమేశ్వర్ గౌడ్, బొడ్మట్ పల్లి గ్రామ అధ్యక్షుడు శంకరప్ప, అంజయ్య, పాపయ్య, నర్సింలు, యేసయ్య, గోపాల్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ రెడ్డి, ఇస్తారి కిరణ్, గోపాల్, నవీన్ పాల్గొన్నారు.

బస్సు ఏర్పాటుపై హర్షం

హవేళిఘణాపూర్(మెదక్): విద్యార్థుల ఉన్నత చదువుల కోసం మెదక్ మండల పరిధిలోని బొల్లారం నుంచి మెదక్‌కు బస్సును ఏర్పాటు చేయడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. మెదక్ వెళ్లేందుకు బస్ సౌకర్యం కల్పించిన అధికారులకు మంగళవారం సర్పంచ్ వికాస్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో శేఖర్‌గౌడ్, శివరాథోడ్, బాలేశ్, పెంటయ్య, మోహన్‌లు ఉన్నారు.

రూ.2లక్షలతో వినాయక మండపం నిర్మాణం

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని చిట్కుల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు తారా విష్ణువర్ధన్‌రెడ్డి తన తండ్రి అంజిరెడ్డి జ్ఞాపకార్థం గ్రామంలో రూ.2 లక్షలతో వినాయక మండపం ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో సాయి, శ్రీకాంత్, రాకేష్, ప్రవీణ్, భూపాల్, అనిల్, ప్రశాంత్, శ్రీశైలం, మల్లేశ్, గణేష్, మహేష్, అభిషేక్ పాల్గొన్నారు.



శివ్వంపేట(నర్సాపూర్): గోమారం గణేష్ మండపం వద్ద పూజలు నిర్వహిస్తున్న సునీతారెడ్డి తదితరులు



కాడిపల్లిలో గణేశుడి సన్నిధిలో భక్తులు



మనోహరాబాద్: వినాయకుని మండపంలో పూజలు చేస్తున్న గ్రామస్తులు

కొలువుదీరిన ఏకదంతుడు

వినాయక చవితి పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించిన మండపాల్లో రంగురంగుల గణపతి విగ్రహాలను ఏర్పాటు చేశారు. పలు చోట్ల పర్యావరణానికి హాని చేయని మట్టి విగ్రహాలను ఏర్పాటు చేశారు. బ్యాండ్‌మేళాలతో ఏకదంతుడి విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. – సాక్షి నెట్‌వర్క్



మెదక్‌మున్సిపాలిటీ: గణేషుడి వద్ద పట్టణంలోని పంచముఖి గణేష్ మండలి సభ్యులు



పెద్దశంకరంపేట(మెదక్): తిరుమలాపూర్‌లో వినాయకుడికి పూజలు చేస్తున్న మహిళా భక్తులు



వెల్దుర్తి: ఏకదంతుడికి పూజలు చేస్తున్న భక్తులు



చేగుంట: కన్యకపరమేశ్వరి ఆలయంలో వినాయకుడికి పూజ చేస్తున్న భక్తులు



కొల్చారం(నర్సాపూర్): రంగంపేటలో వినాయకుడికి పూజ చేస్తున్న భక్తులు



నిజాంపేట(మెదక్): నస్కల్ గ్రామంలో గణేశుడికి పూజలు చేస్తున్న భక్తులు



హవేళిఘణాపూర్: వినాయకుడి వద్ద పూజలు నిర్వహిస్తున్న భక్తులు



చిలప్‌చెడ్(నర్సాపూర్): చిలప్‌చెడ్ మండలంలోని ఫైజాబాద్‌లో..

ఆర్టీసీ కండక్టర్ ఆత్మహత్యాయత్నం

నర్సాపూర్: ఆర్‌టీసీ డిపోలో కండక్టర్‌గా పనిచేస్తున్న సాయితేజ సోమవారం డిపో వద్ద ఆత్మహత్యాయత్నం చేశాడు. సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 17న రాత్రి సాయితేజ స్థానిక డిపోకు వచ్చి మరుసటి రోజు ఉదయమే డ్యూటీ ఉందని చెప్పి డిపోలో పడుకునేందుకు వచ్చాడు. కాగా అతను అదేరోజు రాత్రి మద్యం తాగి ఉన్నాడని.. ఈ క్రమంలో ఫిట్స్ ఎక్కువగా రావడంతో గమనించిన డిపో సెక్యూరిటీ సిబ్బంది అతని చేతిలో తాళాల గుత్తి పెట్టి తగ్గేవిధంగా చేశారు. అనంతరం జోగిపేటలో ఉండే సాయితేజ తల్లి సుజాతకు సమాచారం ఇవ్వగా సోమవారం ఉదయం డిపోకు వచ్చింది. ఈ క్రమంలో ఆమె తన కొడుకుతో మాటిమాటికి డ్యూటీ సరిగా చేయనందునా ఇబ్బందులు వస్తున్నాయని, ఏమైనా అంటే చస్తానని బెదిరిస్తావని కొడుకును మందలించడంతో సాయితేజ డిపో సమీపంలో ఆర్‌టీసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పెట్రోల్ బంకుకు వెళ్లి బాటిల్‌లో పెట్రోల్ తెచ్చుకుని తనపై పోసుకుని నిప్పంటించుకుని పరుగులు తీస్తూ డిపో లోపలికి వెళ్లాడు. దీంతో డిపో సెక్యూరిటీ సిబ్బంది మంటలు ఆర్పివేశారు. అనంతరం అంబులెన్స్‌లో సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ విషయమై డిపో ఇన్‌చార్జి మేనేజర్ సుధా మాట్లాడుతూ సాయితేజకు మరింత మెరుగైన వైద్యం అందించేందుకు హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం అతని పరిస్థితి నిలకడగా ఉందన్నారు. ఈ విషయమై ఎస్‌ఐ శివకుమార్‌ను వివరణ కోరగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని చెప్పారు.

అక్రమ కేసులకు భయపడేదిలేదు

- ఎంఎస్‌ఎస్‌ఓ చైర్మన్ మైనంపల్లి రోహిత్

చిన్నశంకరంపేట(మెదక్): తప్పుడు కేసులకు భయపడేదిలేదని ఎంఎస్‌ఎస్‌ఓ చైర్మన్ మైనంపల్లి రోహిత్ అన్నారు. మంగళవారం చిన్నశంకరంపేట సర్పంచ్ రాజిరెడ్డి కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పారు. సర్పంచ్ రాజిరెడ్డిపై పెట్టిన అక్రమ కేసులను ఎదుర్కొంటామని, వారి కుంటుబానికి అండగా ఉంటామన్నారు. మండలంలోని అంబాజీపేటకు చెందిన డోకు లక్ష్మి గుండెపోటుతో మృతిచెందితే సర్పంచ్ రాజిరెడ్డిని బాధ్యుడిని చేయడంపై ఉపసర్పంచ్ జీవన్ రోహిత్‌కు వివరించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీమన్‌రెడ్డి, ఎడ్ల కిష్టయ్య, బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు రమేష్‌గౌడ్, యాదవరావు, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.



ధైర్యం చెబుతున్న రోహిత్

ఏడాదికి రూ.52లక్షల వేతనం



సంహిత

నర్సాపూర్: నర్సాపూర్ బీవీ రాజు ఇంజినీరింగ్ కాలేజీకి విద్యార్థిని ఏడాదికి రూ.52లక్షల వేతనంతో మైక్రోసాఫ్ట్‌లో ఉద్యోగం పొందినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబె తెలిపారు. ప్రస్తుతం సీఎస్‌సీలో నాలుగో సంవత్సరం చదువుతున్న సంహిత క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో నెలకు రూ.1.25లక్షల ప్యాకెజీతో రెండు నెలల పాటు ఇంటర్న్‌షిప్‌కు ఎంపికైందన్నారు. సంగారెడ్డి జిల్లా ముదిమాణిక్యం గ్రామానికి చెందిన సంహిత ఉన్నత ఉద్యోగం సాధించడంపై కళాశాల ఉపాధ్యాయులు అభినందించారు.

నియామకం

తూప్రాన్: విశ్వకర్మ జయంతి సందర్భంగా మంగళవారం పట్టణ స్వర్ణకార సంఘ ఎన్నికలను శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి సర్రాఫ్ సతీష్ చారి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలో పట్టణ స్వర్ణకార సంఘ అధ్యక్షుడిగా రామోజు వెంకట చారి, ఉపాధ్యక్షులుగా పోలోజు స్వామిచారి, లింగోజు నాగరాజు చారి, ప్రధాన కార్యదర్శిగా నారోజు కృష్ణచారి, కార్యదర్శులుగా నారోజు సిద్దు చారి, రాయారపు నరేష్, పోలోజు శివచారి, కోశాధికారిగా ఎర్రోజు శ్రవణ్‌చారిలు ఎన్నికయ్యారు.

ప్రభుత్వ బడుల బలోపేతానికి కృషి



అదనపు గదులను ప్రారంభిస్తున్న సంస్థల ప్రతినిధులు

- రూ.2 కోట్లతో మౌలిక వసతులు

తూప్రాన్: ప్రభుత్వ పాఠశాలల బోలపేతానికి పలు స్వచ్ఛంద సంస్థలు సహకారం అందించాయి. హైదరాబాద్‌కు చెందిన టైటాన్ రౌండ్ టేబుల్ చారిటబుల్ ట్రస్ట్, వీఎస్‌టీ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో రూ.2కోట్లతో తూప్రాన్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించారు. తూప్రాన్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 3 అదనపు తరగతి గదులు, బాలికల ఉన్నత పాఠశాలలో టాయిలెట్ బ్లాక్, బ్రాహ్మణపల్లి పాఠశాలలో బ్లాక్, మూడు స్కూళ్లలో టాయిలెట్ బ్లాకులు నిర్మించడంతో పాటు 60 డ్యుయల్ స్కూల్ బెంచీలు ఏర్పాటు చేసినట్లు ఆయా సంస్థల ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో వీఎస్‌టీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఎండీ ఆదిత్య దేబ్ గుప్తా, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ అనీష్ గుప్తా, అమిత్ అరోరా చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్, రౌండ్ టేబుల్ ఇండియా ప్రతినిధులు కృష్ణ సుధీర్ దోగిపర్తి, విక్రాంత్ హనుమంతు, అంకిత్ సేథి పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్షలు

రామాయంపేట(మెదక్): డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీలు చేస్తున్న దీక్షలు మంగళవారం కొనసాగాయి. సమస్యలు పరిష్కరించే వరకు దీక్షలు విరమించబోమని వారు స్పష్టం చేశారు. ఆందోళనలో రామాయంపేట, నిజాంపేట మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



దీక్ష చేస్తున్న అంగన్‌వాడీలు

సంక్షిప్త వార్తలు

◆ రేపు ఉసిరికపల్లిలో వైద్య శిబిరం

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధి ఉసిరికపల్లిలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఎంపీటీసీ సత్తిరెడ్డి, కొట్టాల చర్చి పాస్టర్ కరుణాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ప్రాథమిక పాఠశాల అవరణలో వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు.

◆ పరామర్శ

రామాయంపేట(మెదక్): మండలంలోని ప్రగతి ధర్మారంలో ఇటీవల మృతిచెందిన బండారి యాదగిరిగౌడ్ కుటుంబాన్ని మంగళవారం మైనంపల్లి సోషల్ సర్వీసెస్ (ఎంఎస్‌ఎస్‌ఓ) ప్రతినిధులు పరామర్శించి ఆర్థిక సాయం అందించారు.సంస్థ ప్రతినిధులు లక్ష్మన్, స్వామి, బాజ లక్ష్మన్, గొల్ల మహేశ్, సతీశ్, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

◆ నేడు మిలాద్ ఉన్‌నబీ ఉత్సవాలు

టేక్మాల్(మెదక్): మండలంలోని షాహెదల్లా దర్గాలో బుధవారం సాయంత్రం మిలాద్ ఉన్ నబీ జల్సా ఉత్సవాలు నిర్వహించనున్నట్లు మైనార్టీ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ షేక్ మజహర్ మంగళవారం తెలిపారు. దర్గా పీఠాధిపతి సయ్యద్ అహ్మద్ నూరుల్లా హుసేని హుసేని ఖాద్రి ఆధ్వర్యంలో ఉత్సవాలు జరుగుతాయని, ముఖ్య అతిథులు డాక్టర్ సయ్యద్ ముర్తుజా అలీ ఖాద్రి బిలాల్ భాషా ఖాద్రి పాల్గొంటారని తెలిపారు.

◆ 24 వరకు అవకాశం

రామాయంపేట(మెదక్): రామాయంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అడ్మిషన్ల కోసం ఈనెల 24వరకు అవకాశం ఉందని కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ గణపతి తెలిపారు. ఈనెల 21 నుంచి 24 వరకు దోస్త్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, మెదక్ కళాశాలలో బీఏలో 23, బీఎస్సీ (బీజడ్‌సీ)లో 33, ఎంపీసీలో 55 సీట్లు, రామాయంపేట డిగ్రీ కళాశాలలో బీఏలో 40, బీకాంలో 52, బీఎస్సీ (బీజడ్‌సీ)లో 33, ఎంపీసీలో 55 సీట్లు ఉన్నాయన్నారు.

◆ కూలిన పాఠశాల ప్రహరీ

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని బండపోసాన్‌పల్లి ఉన్నత పాఠశాల మరుగుదొడ్డి ఆవరణలో ప్రహరీ కుప్పకూలింది. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పాఠశాల వెనక, పక్కన వ్యవసాయ పంటపొలాలు ఉండడంతో కీటకాలు వచ్చే ప్రమాదం ఉందని, వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

◆ పెద్దమ్మకు ఈటల పూజలు

చేగుంట(తూప్రాన్): మండలంలోని ఇబ్రహీంపూర్ పెద్దమ్మ ఆలయంలో మంగళవారం బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పూజలు నిర్వహించారు. చేగుంట మీదుగా భూంపల్లి వెళతున్న రాజేందర్‌ను ఇబ్రహీంపూర్ వద్ద కార్యకర్తలు ఆపారు. ఈసందర్భంగా పెద్దమ్మ ఆయంలో పూజలు చేసి, కార్యకర్తలను పలకరిం కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూపాల్, కార్యకర్తలు ఉన్నారు.

◆ స్వచ్ఛతపై అవగాహన

టేక్మాల్(మెదక్): మండలంలోని సాలోజిపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం సర్పంచ్ హర్షబేగం ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి తడి, పొడిచెత్త వేరు చేయడంపై వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అజ్మిర్‌మియా, అంగన్‌వాడీ టీచర్ తిరుమల, ఆశావర్కర్ పద్మ తదితరులు ఉన్నారు.

◆ ఆధునిక సాగు మేలు

మనోహరాబాద్(తూప్రాన్): రైతులకు ఆధునిక సాగుపై ఆసక్తి చూపాని బాలవికాస స్వచ్ఛంద సంస్థ సభ్యులు సూచించారు. మండలంలోని గౌతోజీగూడెంలో మంగళవారం రైతులకు ఘట్‌కేసర్‌లోని బాలవికాస సంస్థ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. వాతావరణానికి అనుగుణంగా పంటలు వేయాలని, మోతాదులో రసాయనాలు వాడాలన్నారు. సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ రేణుకుమార్, జోనల్ హెడ్ తిరుపతి, ఫీల్డ్ సూపర్‌వైజర్‌లు రాజ్‌కుమార్, రహమాన్, విక్రమ్ ఉన్నారు.

◆ ఫోన్ అప్పగింత

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని పలు గ్రామాల్లో సెల్‌ఫోన్‌లు పోగొట్టుకున్న వారికి పోలీసులు తిరిగి ఫోన్లను అప్పగించారు. సీఈఐఆర్ ద్వారా అపహరణకు గురైన సెల్‌ఫోన్‌లను గుర్తించి, రికవరీ చేసి సోమవారం బాధితులకు అందజేసినట్లు ఎస్‌ఐ మదుసూధన్‌గౌడ్ తెలిపారు.

◆ యూనిట్లు వినియోగించుకోవాలి

నిజాంపేట(మెదక్): మండలంలోని నగరం తండాలో దళితబంధు కింద ఎంపికైన లబ్ధిదారులకు యూనిట్ల వినియోగంపై ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ మురళీకృష్ణ మంగళవారం అవగాహన కల్పించారు. గ్రామంలో 43 మంది ఎంపికయ్యారని, వీరంతా బ్యాంకు మిత్ర అధికారులకు ఆధార్, పాన్ కార్డ్, ఓటర్ ఐడి, రేషన్ కార్డు జిరాక్స్‌లను అందజేయాలన్నారు. తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ గేమ్ సింగ్, ఉప సర్పంచ్ సత్తవ్వ, ఎంపీటీసీ లలిత రవి, ఛానల్ మేనేజర్ వెంకటేష్, శంకరయ్య, బ్యాంకు మిత్ర మురళి, రవి, తుమ్మల రమేష్, గ్రామస్తులు ఉప్పలయ్య, నర్సింలు, రఘుపతి, మధు సంజీవులు, బాలయ్య, బిక్షపతి పాల్గొన్నారు.

◆ కాంగ్రెస్‌లో చేరికలు

రేగోడ్(మెదక్): మండలంలోని గజ్వాడ గ్రామంలో బీఆర్‌ఎస్ నుంచి పలువురు కాంగ్రెస్‌లో చేరారు. వీరికి మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. రానున్న రోజుల్లో మరిన్ని వలసలు ఉంటాయని ఎస్.దిగంబర్‌రావు తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు మున్నూరు కిషన్, జెడ్పీటీసీ యాదగిరి, ఎంపీపీ సరోజన, మాజీ జెడ్పీటీసీ రాజేందర్‌పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

◆ ఎంపీఓగా సతీష్

మనోహరాబాద్(తూప్రాన్): ఎన్నికల బదిలీలో భాగంగా మనోహరాబాద్ ఎంపీఓ లక్ష్మీనర్సింహులు కోల్చారంకు బదిలీ అయ్యారు. నార్సింగిలో పని చేస్తున్న సతీష్ మనోహరాబాద్‌కు బదిలీపై వచ్చినట్లు ఎంపీడీఓ యాదగిరిరెడ్డి తెలిపారు.

◆ డంప్‌యార్డు పరిశీలన

రామాయంపేట(మెదక్): మున్సిపాలిటీ పరిధిలో డంప్‌యార్డును మంగళవారం మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ పరిశీలించారు. డంప్‌యార్డు వద్దకు వెళ్లే రోడ్డు దెబ్బతిన్నట్లు గుర్తించామని, త్వరలో దీనిని బాగు చేయిస్తామని తెలిపారు. ఆయనతో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్ ఉన్నారు.

◆ కాంగ్రెస్‌తోనే సంక్షేమం

చేగుంట(తూప్రాన్): కాంగ్రెస్‌తోనే ప్రజల సంక్షేమం సాధ్యమని పీసీసీ ఉపాధ్యక్షుడు శ్రవణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. వినాయక చవితి సందర్భంగా సోమవారం సీడబ్ల్యూడీసీ దాద్రనగర్ కేంద్ర పాలిత ప్రాంత పార్టీ అధ్యక్షుడు మహేశ్ శర్మతో కలిసి వడియారం గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మండల అధ్యక్షులు పెంటారెడ్డి, నాయకులు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

◆ మంత్రికి కృతజ్ఞతలు

తూప్రాన్: పెద్దమ్మ ఆలయ నిర్మాణానికి సహకరించిన మంత్రి హరీశ్‌రావుకు ముదిరాజ్ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ నిర్మాణానికి ముదిరాజ్ సంఘం సభ్యుడు సీనియర్ హైకోర్టు న్యాయవాది కొట్యల యాదగిరి కృషితో మంత్రి హరీశ్‌రావు సహకారం అందించినట్లు తెలిపారు. నాచారం దేవస్థానం మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి మున్సిపల్ 4వ వార్డు కౌన్సిలర్ మామిళ్ల జ్యోతి కృష్ణ, అధ్యక్షులు బొల్లు నాగరాజు, మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం నరసింహులు, శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

◆ అన్నదానం

రామాయంపేట(మెదక్): లయన్స్‌క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ గంధాని శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా మండలంలోని కోనాపూర్ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం అన్నదానం నిర్వహించినట్లు క్లబ్ జోన్ చైర్మన్ ఐరేని రవీందర్‌గౌడ్ తెలిపారు. స్నేహబంధు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రమేశ్, చార్టెడ్ ప్రసిడెంట్ గంగం క్రిష్ణమూర్తి, జిల్లా చైర్మన్లు దీప్‌చంద్, బాదె బాల్‌రాజ్, ఉపాధ్యాయులు రశీద్, తిరుపతిరెడ్డి, కల్పన, పీజీ హెచ్‌ఎం ఐత శ్రీనివాస్ పాల్గొన్నారు.

◆ కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

పాపన్నపేట(మెదక్): రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి అన్నారు. మంగళవారం నాగసాన్‌పల్లిలో చవితి ఉత్సవాల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ గెలుపు ఖాయమని అన్నారు. ఆయనతో మాజీ సర్పంచ్ మణెమ్మతో పాటు పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

◆ వైఎస్సార్ టీపీ నాయకుడిపై దాడి

పాపన్నపేట(మెదక్): వైఎస్సార్ టీపీ నాయకుడిపై గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి దాడి చేశారు. ఎస్‌ఐ మహిపాల్‌రెడ్డి వివరాల ప్రకారం.. వైఎస్సార్ టీపీ యువజన విభాగం మండల అధ్యక్షుడు రోహిత్ ఆదివారం ఏడుపాయల దుర్గమ్మ దర్శనానికి వెళ్లి కారులో తిరిగి వస్తుండగా ఎల్లాపూర్ మూల మలుపువద్ద గుర్తు తెలియని వ్యక్తులు అడ్డుకున్నారు. రోహిత్‌పై దాడి చేసి గాయపరిచారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఎస్‌ఐ తెలిపారు.

◆ కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

నర్సాపూర్: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని సీడబ్ల్యూసీ సభ్యుడు, మహారాష్ట్ర ఎమ్మెల్సీ సాతెజ్‌డి పాటిల్ అన్నారు. మంగళవారం నర్సాపూర్‌లోని ఆ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. సమావేశంలో పీసీసీ ఉపాధ్యక్షుడు గాలి అనిల్‌కుమార్, పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, పీసీసీ డెలిగెట్ ఆంజనేయులుగౌడ్, నాయకులు పాల్గొన్నారు.